# కూతుళ్ళ పెళ్ళిళ్ళు

అర్ధరాత్రి దాటిన రెండు గంట వేళ, భూత ప్రేత పిశాచగణాలు పరిభ్రవి చే వేళ అని కొందరంటారు, జారులు, చోరు , జూదరులు, తాగుబోతులకు అనుకూల సమ మని కూడా కొందరంటూ వుంటారు.

ఆ వేళప్పుడు-కెవ్వున ఒక స్త్రీ గావు కేకలు— ఆ చీకటి పిల్లలు పడి ఆ ప్రాం లు గింగురు మన్నాయ్! గాఢ నిద్రలో ఆ కే ను అకస్మాత్తుగా విన్న ఏ మానవ జాతి ప్రా లైనా-పంచ ప్రాణాలు పైకి లేచినట్టు-మంచ మీద పడు కున్న వారు ఎ రి కింద పడరని వరనగలరు?

ఆ కే లకు దాదాపు అంత చూడానికి ఆ బెంచీ మీద వయసు మళ్ళిన ద త ద్వయం. గురి అయివుండవలసిందేగాని క చరిత్రలో పెళ్ళిళ్ళయిన వారి అయిదుగుర ఆడకూతుళ్ళ పురుళ్ళకు యిలాంటి గావు క లవల్ల వారి గుండెలు తరిఫీదు తిని వుంటం యివాళ— అంత అర్ధరాత్రి వేళప్పుడైనా- రి కళ్ళల్లో ఆ వేదన మటుకే కనుపించింది. వారి ఆరవ కూతురు సుజాత-ప్రసవ వెనుగు ట—తీవ్రదశ కొచ్చిన సమయం అ ఆ నర్సింగు హోములో.

అలా ఆ వేదనలకు గురి అ క దంపతులు ఒకరు యిటీవలే రిటైరైన లెక ల లెక్చరరు హరినారాయణ, రెండవ వారు యన భార్య లక్ష్మినర్సు.

"ఏమండీ, ఆ కేకలు మన జాత వా?" ఆవేదనతో అడిగింది భార్య ల క్ష్మినర్సు.

"ఏమో-నీ కెంతో నాకూ ంతే తెలుసు. మనమెం గొంతుల్ని అని స్థాయిల్లోనూ గుర్తించడం అసంభవం! అందు ప్రసవవేదన లప్పుడు మరీను!" అన్నాడు భర్త, హరి నారాయణ.

"బాధ అంటూ తెలిసిన వా ప్పుడైనా ఆ గొంతుల్ని గుర్తిస్తారు—మనం ప్ప! ఆ ఆప రేషను గదిలోంచి ఒక నర్సు బ టికొస్తున్నది వెళ్ళి అడగవన్నా అడగండి, విషయం తెలుస్తుంది."

"అడగచ్చు-కాని ఆవిడ ఆడ నర్సే మరి? వాళ్ళతో చాలా పేచీలుం ఋ-నీకు తెలి యదు. యిది అసలు ఆడ వా విషయం! మువ్వెళ్ళి అడుగుతే ఆవిడ ఏదీ చనదు; నాకు ముందనుభవం కూడా అంతగ లేదే మరి—"

"దొరక్క దొరక్క మీరే రకాలి యీ ఆడ నర్సులకు-" అంటూ దిలించేసినట్టు అనేసి వెళ్ళి ఆపరేషను థియేటరు లోంచి వస్తున్న నర్సును "ఏమమ్మా, ఆ అరుస్తున్నది మా అమ్మాయా? పురుడొచ్చిందా మా అమ్మాయికి? ఎంత గిల గిల్లాడ్తున్నదో మా పిల్ల?" అడిగింది లక్ష్మినర్సు.

"పేరేమిటి?"

"సుజాత—రాత్రి పదిగంటలకే తీసుకెళ్ళారు లోపలికి."

"లోపల నలుగురుకు నొప్పులొస్తున్నయ్- యిద్దరకు యింతకు ముందే పురోళ్ళొచ్చినై- ఒకరికి చిన్నా పరేషనూ, యింకోరికి పెద్దాప రేషనూ అయినాక వుండండి కాసేపు-మళ్ళీ వచ్చి చెపుతా." వెళ్ళిపోయింది నర్సు.

"ఏమండీ ఆ గదిలో నలుగురు తయారుగా వున్నారట! యిద్దరకు యిప్పుడే- ఒకరికి చిన్నాపరేషను యింకోరికి పెద్దాపరేషను అయి పురుళ్ళొచ్చినయ్యట! అందులో మనమ్మాయి ఎవరో ఎప్పటి కి డి తెలిసేది?"

"నలుగురమ్మాయిలు వున్నారా? అసలు ఏ ఒక్కరి విషయం ఏ మొగాదులో పురుడొచ్చింది- పూర్వంగాని, వర్తమానంతో గాని చెప్పటం అస్సలు నాకు దుస్తరమైన విషయం! అవన్నీ కేవలం మీ ఆడవారికి తెలి సేలోతులు!"

"అవునవును-లెక్కల పాండిత్యానికి మనిషి ప్రపంచం అంత దగ్గరగా వుంటుందా మరి- అందులో మీ విషయం?"

"నేను కాదనను. కాలేజీల్లో లెక్చర్లు కొట్టుకునే ప్రతివాణ్ణి తరచు పురుళ్ళ వద్ద పడేస్తే వాళ్ళ పురుళ్ళ విజ్ఞానం అపార మవుతుందని నేను బల్లగుద్ది వాదించగలను - మరి నా స్థితి ఆ దశను అందుకో లేదే! నా మాటవిని నువ్వే ఆపరేషను గది బయట తిష్ట వేస్తే ఎవరు ముందా గదిలోంచి బయటకొచ్చినా యీసారైనా మనకు కొంత భోగట్టా తొందరగా అందవచ్చు." అంటున్న భర్తను ఓ చూపు చూసి, ఆపరేషను థియేటరు దగ్గిర కెళ్ళినుంచున్న లక్ష్మి నర్సుకు ప్రతిఫలం వెంటనే ముట్టింది- పెద్దాపరేషను జరిగింది తమ కూతురు సుజాతకేననీ ఆడ పిల్ల పుట్టి యిద్దరూ క్షేమంగా వున్నారనీ తెలిసి మురిసిపోయింది.

విషయం విపులంగా విన్న హరినారాయణ పూర్వం తనది స్త్రీ సంతతి జాతకం, అని నిర్ధారణై వున్నా, పెళ్ళిళ్ళయి వున్న తన ఆరుగురు కూతుళ్ళు కూడా స్త్రీ సంతతి జాతకులు గానే వర్ధిల్లుతున్నారని యివాళ సాంతం రూఢి చేసుకోక తప్పలేదు- తన ఆఖరి పిల్ల సుజాతకూడా ప్రథమ కానుపు ఆడ సంతతి జాతకంతో ప్రారంభమైంది!

ఆ తెల్లవారు జాము షుమారు అయిదు గంటలు దాటినాక త్యాగరాయ నగర్ సొంత కొంపకొచ్చి చేరిన హరినారాయణ వంటింటో గ్యాసు స్టవ్ సహాకారంతో కొంతా, అప్పుడే పాలవాడు పెట్టిపోయిన పాల పొట్లాలతో కొంతా ఓ గ్లాసెడు కాఫీ పుట్టించి హాల్లో పడక్కుర్చీలో కూలపడ్డాడు నిట్టూరుస్తూ.

తన భార్య లక్ష్మినర్సు యింకొంచెం సేపటికి నర్సింగు హోం నుండి యింటికి వస్తుంది- వచ్చి తను వుంచిన కాఫీ తాగుతుందా ఆ కాఫీ వస్త్రపూతమైన డికాషనుతో తయారైయిందని గ్రహింపవచ్చు; తమ మధ్య కా తంతు కొంత నడిచినాక స్నానం చేసి, మధ్యాహ్నానికి తమ యిద్దరకు వంట చేసి, తన వాటా ఆర్డర్లో టేబులు మీద పెట్టి, మిగతాది తన సొంతానికి క్యారేజిలో పెట్టుకుని నర్సింగ్ హోముకు మళ్ళీ వెళ్తుంది - యింటికి తనను కాపలా పెట్టి.

సరిగా నెల రోజుల కిందట తమ ఆఖరి ఆరవ కూతురు సుజాతకు తొమ్మిదో నెల వచ్చిందనీ, పుత్తరం అందిన మర్నాడు ఉదయం కలకత్తా మెయిల్లో మద్రాసు చేర్తున్నదనీ, తమను తప్పక స్టేషనుకు వచ్చి సుజాతను రిసీవ్ చేసుకోవలసిందనీ అమ్మాయి అత్తగారు పుత్తరం రాసింది.

ముందు ఆ కవరును "పోస్ట్" అని ఒక కో పోస్టుమాన్ కిటికీలోంచి హాల్లో పడక్కుర్చీలో కూచున్న తన మీదుగా గిరవాటేసి గ్రైంటుగా వెళ్ళిపోయినాడు— ఆ మాత్రం శ్రమే అక్కడికీ ఎక్కువై పోయిందన్న వాలకంతో.

ఆ విసరబడిన కవరు తను కూచున్న చోటికి షుమారు రెండూ ముప్పాతిక మీటర్ల దూరంలో పడింది. బహుశ; అతగాడు కొత్తగా అధికారంలో కొచ్చిన రాజకీయపార్టీ తాలూకు "న్యూ వేవ్" పోస్టుమను అయి వుండవచ్చు. తను జాగ్రత్తగా 'కిర్' మంటున్న పడక్కుర్చీలోంచి లేచి ఒక పద్ధతిలో వచ్చిపడిన ఆ కవరున్న సేకరించి మళ్ళీ 'కిర్' మన్న పడక్కుర్చీలో కొచ్చి కూచుని ఆ కవరు విషయాన్ని పరికిస్తుండగా "ఎక్కణ్ణుంచం పుత్తరం? మన పిల్లల దగ్గర్నుంచే వచ్చుంటుంది—ఏదీ ఒక్కసారి యిటివ్వండి చదివిస్తా" అంటూ తన భార్య లక్ష్మినర్సు హడావుడిగా వంటింట్లోంచి వూడిపడింది—తడి చేయి పైటకు తుడుచుకుంటూ.

"నువు వంటింట్లో వున్నావని దీన్ని నా మీదగా గిరవాటేసి పోయినాడా కొత్త పోస్టు మను. పుత్తరం మీద నా పేరు వుందిగదా ఆ చించి చదువుతున్నా—"

"యింతలో మిమ్మల్ని ఎవరేం చిన చూపు చూశ్ళేదు లెండి సణుక్కుంటునా రప్పుడే! తెల్లవార్లేస్తే ఆ వంటయింట

వార్చి పోయటాలు వుంటాయిగదా విషయం తెలుసుకుని తొందరగా వెళ్దాం అనొచ్చా— అంతే—మీరు నే చదివి చెవిన వెయ్యండి, తరిస్తా"— టపీమని పక్కనేవున్న స్టూలుమీద కూచుంది లక్ష్మీనర్సు.

"ముందు నువు వంటింటోంచి వస్తున్నా వంటే నే ముచ్చెమటలు పోస్తాయ్! అందుకే పాటించగలసిన అణకువ నెప్పుడూ పాటించి పోతుంటా. మన ఆరోపిల్ల సుజాతకు తొమ్మిదో మాసం వచ్చి రేపు ఉదయం కలకత్తా మెయిల్లో వస్తున్నదట-మనల్ని స్టేషను కొచ్చి రిసీవ్ చేసుకోమని వియ్యపురాలు రాసింది."

"ఏమిటీ, మన సుజాత బుజ్జికి తొమ్మిదో మాసం అప్పుడే వచ్చిందా! దానికి నెలతప్పడం గురించి ఎక్కడో రాసి వుంచాను—సమయానికి జ్ఞాపకం వచ్చి అఘోరిస్తే యింకేం? చూశారా యింత మంది ఆడపిల్లల్తో ఎంత హడావిడిగా వుంటుందో? అబ్బ, యీ సుజా బుజ్జి నాన్నను చూడాలని యీ మధ్య నించి మన సొంత పీకుతున్నదో!"

"అలా సహజంగా వుంటుంది మరి. అయిదుగురు ఆడపిల్లల పెళ్ళిళ్ళ తరువాత పెళ్ళయిన చిన్న బుజ్జాయనేమం?"

"చాల్లెండి — మనపిల్లలంటే మీకుండే తీపే నాకూవుంది పెచ్చేమీ లేదులెండి! అయినా ఆడపిల్లల విషయమంటే యిటీవలనుంచీ మీ ధోరణి అదో రకంగా వుంటున్నదేం?"

"నా ధోరణికేమిటే, చరిత్రల్ని సృష్టించిందైతే! ఎంత శ్రీపి కాకపోతే ఆరుగురు ఆడపిలల తాలుకు పెళ్ళిళ్ళు, కట్నాలు, కానుకలు, ఆడ బిడ్డల లాంఛనాలు, అలక పానుపులు, పండగలు, పర్వాలు వగైరా వగైరాలు యథావిధిగా జరిగిపోతైచే పిచ్చిదానా! ముందు జన్మలకూ్కడా సరిపడ శుభకార్య వగైరాలు యీ జన్మలోనే నడిపించటాలతో ముందు పుటకల్లో మన శుభకార్యాల పనులు బొత్తిగా తెలికై నిశ్చింతగా వుండవచ్చనీ నాకో నమ్మకం గట్టిపడింది సుమా!"

"పోనీ లెండి పాపం, యీ రూపేణయినా మీ జన్మ కృతరించినట్లయింది! అయినా మీరు రిటైరైనప్పటు ండి చూస్తున్నా— మీకు బొత్తిగా పిచ్చివాగుడెక్కువైందే? రిటైరవటమంటే మిమ్మల్ని ఓ రాచ గద్దెమీద నుండి కిందికి లాగినట్టుగా అనిపిస్తున్నదా ఏమిటి ఖర్మ?"

"అది నూరు పాళ్ళు తెలివి తక్కువ వాగుడంటాను. నేను యిటీవల రిటైరైనాక అలా బజార్లోకి ఎప్పుడు వెళ్ళినా 'మీకేమండి హరి నారాయణగారూ, మీ ప్రతిభ అంటే ఇదే. సంగా మీ ఆరుగురాడపిల్లల పెళ్ళిళ్ళు ముక్కుమీద వేలు వేసుకునేట్టు అలా అవలీలగా జరిపించేసి. చరిత్రంలో మీ వంశానికో ప్రసిద్ధస్థానం సృష్టించారు సుమా! అని ఎందరో పెద్దలు నాతో ఎంతో గౌరవంగా— నేను రిటైరైనాక




రోజు నాతో మాట్లాడటం తీరిగ్గా నేనను భవిష్య అపూర్వ ఆనందనం! యివన్నీ నీకెల తెలుస్తాయి చెప్పు?"

"...చ్చినా తెలియవు—తెలుస్తున్నా తెలియనట్టు పడుంటాయ్—సరేనా? యిహ యిప్పటికైనా మాట్లాడు కుందామా, సుజాత రేపు కలకత్తా మెయిలుకు రావడం గురించి? కాస్త పెందరాడే లేచి సెంట్రలు స్టేషనుకు వెళ్ళి

రండి."

"కలకత్తా మెయిలు యీ వ చు గడ్డల్లే కట్టుకుపోయ్యే చలి ఋతువులో ఉదయం నాలుగు గంటల పది నిమిషాలకే- ఒక్కోసారి యింకొంచెం ముందుగా కూడా సెంట్రలుకు వచ్చి చేర్తుందని బహుశ నీకు తెలి కపోవచ్చు అంటే మన యీ త్యాగరాయ గరు నుండి ఎన్ని గంటలకు లేచి ఎలా అక్క కు చల్లో పిడచ కట్టుకుపోయి చేరాలో— బ లు నడిచే వేళ కూడా కాదు — అప్పటి నా స్థితి ఎలా వుండగలదో కూడా వూహించలేవ్ "

"వూహించను — యిష్టత పడ ! పెంద రాడే మన మెయిను రోడ్డుకు వె అక్కడ నా తల వెంట్రుకలన్ని టాక్సీ ంటయ్— పావు గంటలో సెంట్రలుకు చేర్తార "

"యివాళ పెట్రోల్తో నడిచే ట క్సీ బళ్ళు గురించి నువంత చులకనచేసి మాట్ల డడం అవి వేకమైన విషయం! నన్ను చల్లో క్సీ కోసం ఒణుకుతూ రావడం కనిపెట్టిన ఏ ట క్సీ డ్రయివరైనా నిలువున నా వస్త్రాలొలిచి వురావుర మంటూ తీసేస్తాడు."

ఆ మర్నాడు ఉదయం మూడ గంటలకే తన తలకు మఫ్లరూ, ఛాతికి స్వెట్ట రా బిగించి ఆ చలిలో మెయిన్ రోడ్డుకు చే అక్కడ ముందు అందు బాట్లో వున్న టా ్రంటు సీట్లో డ్రయివింగ్ చక్రం మీద వాలివున్న డ్రయివరును నిదానంగా పరీక్షించా ు.

తను యిటీవల చాలా హీనంగా ద్వేషించే వారి జాబితా ముందు పంక్తిలో కనపడేది వారి వృత్తిలో టాక్సీడ్రయివర్లే! టాక్సీ డ్రయివరు అలా డ్రయివింగు చక్ర మీదకు వాలివున్నది శ్రమకు అలసి నిద్రక తట్టుకో లేకవా లేక ఆచలిలో తను టాక్సీకో ం రావ టం పసిగట్టి తనను నిలువునా తి టా కినటనా ముద్రలో నిద్రనభినయిస్తున్నాడ — అని అనుకుంటుండగానే చక్రంమీద పెద్దగా ఆవ లించాడు, టాక్సీడ్రయివరు.

"నాయనా డ్రయివరు బాబూ, సెంట్రలు స్టేషనుకు వెళ్ళాలి, అవకాశం వుంటుందా?" దిగువస్థాయిలో అడిగాడు తను. యీ మధ్య టాక్సీలు ఎక్క కూడదని ఒకటికి రెండుసార్లు తను శపథం చేసినా కాలం తనకు కలిసి రాక పోయెనే మరి!

"వుడనే ఎల్దాం-లోన కూసోండి బాబు గారూ." అన్నాడతగాడు-స్వభాష, పరభాష లను పోషిస్తూ.

"తెల్లవారు జామునే మనకు జగడం వద్దు. నీ టాక్సీ రేటు విషయంలో వుభయులం సౌమ్యంగా నడుచుకుందాం—ఏమంటావ్?"

"బాబుగారు నిండా మంచివారు-కూర్చోండి బాబూ, పోలాం-"

సెంట్రలు స్టేషనుకు చేరినాక టాక్సీ డ్రయివరు లెక్కల ప్రకారం-టాక్సీ రేటు, యివాల్టి పెట్రోలు రేటు, జిల్లు మనుండ చలి రేటు, నిద్రవేళ కష్టం రేటు, మొత్తం యిరవై రూపాయల చిల్లరవుతే-ఒక చేత్తో నోరు మూసు కుని, మరొక చేత్తో చిల్లరలేని అపరాధంతో చేర్చి యిరవై రెండురూపాయలు-అతగాడికిచ్చి వూరుకున్నాడు తను.

సెంట్రలు స్టేషను లోపలికి తాను కాలుపెట్ట గానే అక్కడి నోటీసులో కొట్టొచ్చినట్టు ముందు తన కళ్ళపడ్డది "కలకత్తా మెయిలు గంటన్నర లేటు అని."

అసలు యీ గంటన్నర లేటుగా వస్తున్న టైమే వెనక కలకత్తా మెయిలు సెంట్రలు స్టేషనుకు వచ్చి చేర్తున్న వొరిజినల్ టైము! కాని యిటీవలి కొత్త రాజకీయ పార్టీ ప్రభుత్వం వారు కొన్ని తమ నూతన భావాలరీత్యా కొన్ని రైళ్ళ రాకపోకలు మార్పుడమైనదని ప్రకటించినట్టు పేపర్లు రాసినై!

ప్లాట్ ఫారం మీద ఓ పక్కగా బెంచీ మీద తలపైగా శాలువ కప్పుకూర్చుని కళ్ళద్దాల గుండా చూస్తున్న ఒక వ్యక్తి పక్కన తను కూచుంటానికి చోటు లభించటం—ఏడు పులో ఎడం చెయ్యి ఆడిందన్నట్టు—యీ విచార కాండలో తనకొక వరం ప్రసాదించినట్టయింది!

"నమస్కారం హరినారాయణగారూ. మీరు యిటీవలే రిటైరైనారని తెలిసి ఇప్పటి కైనా మించింది లేదని తీరిగ్గా మీ సముఖాని కొచ్చి పరిచయం చేసుకుందామని అనుకుంటుం డగా ఆ శుభఘడియలు యిలా కలిసి రావటం కేవలం నా అదృష్టం! నేను మీ విద్యార్థి తండ్రి నాగభూషణాన్ని. పూర్వం విజయవాడలో ప్లీడర్ని. నా తత్వానికి ప్లీడరీ ఆర్జన సరిపడక యిక్కడ యిరవై ఏళ్ళ కిందట ప్రెస్సు పెట్టు కున్నా. ప్రెస్సు జీవితాన్ని వంచనకు దూరం చేసి, ప్లీడరు దగా బతుక్కు తగు మాత్రం ఎడం ఏర్పర్చుకోగలిగా" అన్నాడు నాగభూష ణం, తన పరిచయం గురించి ఆట్టే యిబ్బంది పెట్టకుండా.

"మీ పరిచయ భాగ్యం కలిగినందుకు చాలా సంతోషిస్తున్నా, మా పిల్ల సుజాత కలకత్తా మెయిల్ కొస్తుంటే రిసీవ్ చేసుకుంటాని కొచ్చా."

"మా రెండో పిల్ల జ్యోతి కూడా యీ కలకత్తా మెయిలుకే వస్తున్నట్టు రాసింది- అది రమ్మని రాయకపోయినా నేనే స్టేషను కొచ్చా. మీ సుజాతంటే ఏడాది క్రితం పెళ్ళయిన మీ ఆఖరు ఆరో అమ్మాయి గదూ! మీరు అదృష్ట జాతకులు! లక్షణంగా మీ ఆరుగురు ఆడ పిల్లల పెళ్ళిళ్ళు ఎలాంటి ఆర్థిక ఆటంకాలు లేకుండా వారందరి శుభాకార్యాలు కన్నుల పండుగగా జరిపించి మీ జీవితాన్ని ఓ ఒడ్డుకు చేర్చుకోగలిగారు! అది అందరికూ అబ్బే అదృ ష్టం కాదు! తమ ఆడ పిల్లల పెళ్ళిళ్ళకు అధో

WITH BEST COMP MENTS FROM :

**R AVI ENGINEERING CO.,**

**6- -672/5, PUNJAGUTTA, HYDERABAD-500 004.**

***AUTHORISED DE LERS :***

DUNLOP an NATIONAL RUBBER MFRS. LTD.' Of IndustrialRubber Products, Such as Vee Belts, Transmission Belting, Adhesive, and Pneumatic, R k Drill Hose, Water hose, Air Hose, Chemical hose, Super Spray, Super Spray hose.

***STOCKISTS OF :***

Ai Line Accesseries, DTH Hammer Parts, Rigs Spare Parts, Air C npressor Parts of Atlas Copco, C.P.T. Kirloskar, and Khosla.

# 20 ఏళ్ల సాహితీ చరిత్ర

మా జ్యోతి "82 ఫిబ్రవరిలో" 20వ సంవత్సరంలోకి అడుగు పెడుతోంది. ఉత్తమ సాహితీ ఆభరణా లు ధరించి కథావీధిలో నడుస్తున్నది జ్యోతి. 20వ యేడు సందర్భంగా మేము మీకు అందించే ప్రత్యేక కానుక ప్రత్యేక సంకలనం! జ్యోతి ఆరంభ సంచిక మొదలు ఇంతవరకూ ప్రచురింపబడ్డ మా జ్యోతి 'ఉత్తమ కథా గుచ్ఛాలని' పొందుపరుస్తున్నాము.

మీ ఉన్నత అభిరుచుల మేరకు మా ఉత్తమ సంకలనం! మంచి పేపరు బైండులతో. సదా మీతో వుండేలా 12 రూ॥లకే నలభై కథల తేనెపట్టు! ఫిబ్రవరి మొదటి తారీఖుకే వెలువడే ఈ సంచిక కాపీకై త్వరపడండి.

ఏజెంట్లు, చందాదారులు, పాఠకులు తమ కాపీల కోసం డిసెంబరు 15వ తారీఖు లోపల ఆర్డరు పంప గోరుతాం.

గతి పాలైనా కొందరు పెద్దల చాటు కథ తెలిసి వుండం వల్ల మీ ఘనతను ప్రత్యేకం చూడ గల్గుతున్నా గాని మీరు మరో విధం భావించ వద్దని మనవి."

"ఒక్కోసారి తను అన్నాడు "అల్ప సంతాలు కూడా మనం తల పెట్టిన శుభ కార్యాలకు జేగంటల్లాగా వినిపిస్తాయి నాగభూషణం గారూ— మన తల పెట్టింది - ఎప్పుడు మంచి కోసమే ననుకు నేవాడు అదృష్టజీ మరి– అలాగే మన సంప్రదాయాల్ని గురించి అనుకోవడం కూడా."

"చాలా లోతుగా అన్నారు! కాని సంప్రదయాలనేవి మనం ఏర్పర్చుకున్న అలవాట్లే సుమండీ. ఆ అలవాట్లు మనకు గిట్టనప్పుడు ఒదిలించుకోవడంలో దోషగుణం వుండదు. కాని ఆ సంప్రదాయాల నేవి న్యాయచట్టాల్లాగానూ, దైవశంకల్పాలుగానూ పరిగణలోకి వచ్చాయి. పెళ్ళిళ్లు యీ తెగకు చెందినవే. కాని మన ప్రస్తుత సంప్రదాయం యీ పెళ్ళి చర్యను కట్నబద్ధమైన చర్యగా చేసింది. ఈ పద్ధతి నా గిట్టలేదు మరి"

"మీ పద్ధతి నేను అడ్డురాను" అన్నాడు తను

"నేను నలుగురు ఆడపిల్లల తండ్రిని. వాళ్ళకు కట్నంఒద్దంటూకాని పెళ్ళిళ్లు చేశాను. సంప్రదాయక సభల్లో కొందరు పెద్దలు నా పిల్లల పెళ్ళిళ్ళు కేవలం ఆటవిక చర్యగా ప్రకటించారు!"

"మీ పిల్లలకు వర్ణాంతర వివాహాలు చేశారా — క్షమించండి కొంచెం సూటిగా అడుగుతున్నందుకు."

"చంపేశారు! యీ వర్ణాలనే మాట నేనెప్పుడో మరిచాను! ఆ ప్రసక్తి వస్తే తడుపుకోవలసి వస్తున్నది. నా యిద్దరాడపిల్లలు కాలేజీల్లో చదువుతూనో, ఉద్యోగాలు చేస్తూనో అదే తరగతికి చెందిన యువకుల యిష్టానుసారం పెళ్ళి చేసుకుంటే మిగతా యిద్దరాడపిల్లలు తమ చదువులప్పుడు తమ అభిరుచులు, సంస్కారాల్ని పాటించే యువకుల్లో పరిచయమైన వార్ని పెళ్ళి చేసుకున్నారు, కట్నబద్ధ,వర్ణబద్ధ పెళ్ళిళ్ళకు వ్యతిరేకంగా! పూర్వం మనకు అలవాట్లో వుంటే కొన్ని సంప్రదాయాల్ని స్వల్ప మార్పులతో యీ నాడూ మనతో వాడుకుంటున్నాం. మన గత చరిత్రలో అంగడిలో సరుకల్లే ఒజార్లలో ఆడ, మగ వారు డబ్బుకు బానిసలుగా అమ్ముడుపోతే 'యీ నాడు పెళ్ళిళ్ళ పేరిట ఒక్క ఆడదే మటుకే పురుషుడి సమ్మతానికి తనుగా ఎదురు డబ్బిచ్చి బానిసగా అమ్ముడ పోవటం జాగ్రత్త పరుచుకుంటున్నాం-' అనిమాపిల్లలంటున్నారు! అన్నాడు నాగభూషణం.

"మీకు నాటకాల్లో వేషాలు వేసే పనేం వుందా?" అడిగాడు తను.

"అబ్బే అటు వేపు తొంగి చూసే అవకాశం కలిగింది కాదు జీవితంలో, ఏమిటివింతగా అడుగుతున్నారు?"

"అడిగేశాను మరి-క్షమించండి. మీరు యిప్పుడు నాతో మాట్లాడిన విషయాలు ఒక ధోరణిలో అచ్చంగా రంగస్థలం మీద కొందరు సాంఘిక పాత్రధారులు అనే ఫక్కీలో వున్నట్టు అనిపించి అ గానూ-వేరే విధంగా అనుకోకండి"

"అబ్బే, ఆ విషయం మీరు మరిచిపోండి మీ కళ్ళ ముందర యధాతధంగా కనుపించేదాన్నే నిజమని పరిగణించే స్వభావం మీది!"

కలకత్తా మెయిలు ప్లాట్ ఫారం మీదికొచ్చేదాకా తను నాగభూషణం మాట్లాడుకుంటునే వున్నారు- కాని అందులో కొన్ని విషయాలు యివాళ్టి కూడా తనను తొలుస్తునే వున్నయ్.

రైలు ప్లాట్ ఫారం మీద ఆగినాక కంపార్టమెంటు లోంచి దిగి, తన వేపే చూస్తున్న కూతురు సుజాతను చూసి— కొన్ని క్షణాలు స్తబ్దుడై నిలబడ్డాడు తను— ఆ నిండు గర్భంతో ఎదురుగా నుంచున్న తన కూతురు ఆ వేళ తన కళ్ళకు ఒక అసహాయ రాలైన ఆడదిగా కనుపించిందెందుకు ?

"ఏమండోయ్, తలుపు తియ్యండి - లేచి వున్నారా నిద్ర పోతున్నారా - తియ్యండి తలుపు- " అంటూ దబాదబ తలుపు కొట్టింది, నర్సింగు హోం నుండి వచ్చిన హరినారాయణ భార్య లక్ష్మీనర్సు.

ం ం ం ం

తొమ్మిదో నెలలో పురుడుకు పుట్టింటి కొచ్చిన సుజాత పదోనెలలో ప్రసవించింది. తొల్చూరు కానుపు అవటంవల్ల పెద్ద ఆపరేషన్‌కు గురయిన సుజాత పదోరోజునగాని పిల్లతో పుట్టింటికి చేర లేదు. పురిటి నీళ్ళయినాక పొరుగిళ్ళ ఆడజనం తల్లి, పిల్లను చూసేందుకు హరినారాయణ యింటి మీద దాడిచేశారు- 'గీ' అంటూ అమ్మలక్కల ముచ్చట్లకు పొంగిపోయిన లక్ష్మీనర్సు భర్త హరినారాయణ వంటింట్లో ఓ మూల వుంటం గమనించి తనూ అక్కడకుచేరి, సుజాత వద్ద ఆడంగుల సందడి గురించి చెపుతూ, భర్త చేతిలో కాగితాలేవో వుంటం చూసి "ఏమిటో చదువుకుంటున్నట్టున్నారు?" అంది.

"ఆస్పత్రి బిల్లులు, యితర బిల్లులు అలమర్లో కనుపించినై"

"అవును సుజాత యింటికొచ్చేప్పుడే నర్సింగు హోం వారు బిల్లులిచ్చారు. అన్నీ అలమర్లో కలిపిపెట్టా- పురిటి నీళ్లయినాక చూసుకో వచ్చని."

"పరవాలేదు, యిలాంటివి కొంచెం తాపీగా చూసుకోవచ్చు. ఆపరేషనుకు, ఎనస్తీషియాకు, ఆపరేషను థియేటరుకు, పోస్టు ఆపరేషను గదికి, మందులు, బాండేజి వగైరాలకు, పదిరోజులు సుజాత గది అద్దెకూ, నర్సులకు, పనివాళ్ళకు మనం విడిగా, పసిపిల్లకు 'డ్రాపు.' రబ్బరు గుడ్డలు, ప్లాస్టిక్ కవరున్న పల్చటి ఫోము పరుపు, చిన్నదిళ్లు, బేబీ సబ్బు, బేబీ పౌడరు, బేబీ పాలడబ్బా. బేబీ పాల సీసా, బేబీ పాలపీకలు, బోరిక్ పౌడరు-మొత్తం రెండున్నరవేల చిల్లర, సుజాత కానుపుకు ముందర రక్తక్షీణతకు టానిక్కులు, ఇంజెక్షన్లు, పళ్ళు వగైరాలకు రెండువందలు, కాబోయ్యే బారసాలకు అవబోయే షుమారు ఓ అయిదు వందల చిల్లర కలుపుకుంటే మూడువేల చిల్లర అయినట్టుంది అన్నాడు హరినారాయణ గోడకానుకొని యింటికప్పు వేపు చూస్తూ—

"ముందు ఆడపిల్లల పురుళ్ళకు కూడా కుది

డంగా యిన్ని కర్చులవుతూ వచ్చినాగా, యివాళ అంత దీర్ఘంగా జాబితాలు విప్పి చదవట మెందుకు?" అంది లక్ష్మినర్సు, ష్టం తీస్తూ.

"ఆడపిల్లల తండ్రికి కాస్త వెనకచూపుండు వుంటుంది మరి. మనం ఆరుగురు ఆడపిల్లల పెళ్ళిళ్ళు వగైరా భేషుగ్గా జరిపించామని అన్ని సార్లు వింటం ఒకవేళ అవుతే యీ అభిప్రాయాల వెనక యింకోరికంట పడకుండా— ఆలోచరంగా— మన సొమ్ము తాలూకు అసలు జమాకం ఏరకంగా నడిచిందీ యింకోపత్తు! యీ విషయం నువంత గమనించేది కాదు. మన ఆరుగురు ఆడపిల్లల పదిహేనేళ్ళు జరిగిన పెళ్ళిళ్ళ తంతులో కట్నాలు, లాంఛనాలు, అలకలు ఘనంగా ముట్టచెప్పటం, కొత్తగా కాపురానికి వాళ్ళని దగ్గరుండి తీసుకెళ్ళి దింపడం, తిరిగి వాళ్ళని పురుళ్ళకు పుట్టింటికి తేవటం, పురుళ్ళు, బారసాల తదనంతరం సంతాన సహితంగా వాళ్ళని అత్తగారింట్లో దింపిరావటం, పండగలు, పర్వాలకు సత్కరించడం వగైరా వగైరాలకు నా ఉద్యోగ ఆధారం వల్లనూ, టూకున్న వల్ల మా కర్చు పెట్టింది పెద్దారాగా నాక ప్రావిడెంటుఫండు, గ్రాటుటీ తాలూకు సొమ్ముతో పేరుకున్న అప్పులు వడ్డీలతో చేర్చి సర్దింది సర్దగా మిగిలిన దిగవడ్డ సొమ్ము వెయ్యితం అప్పు పాతిక వేలు— ప్రస్తుతం పురిటి ఖర్చుకు!" అన్నాడు హరినారాయణ శూన్యంలోకి చూస్తూ.

"దారుణం! అన్యాయం! మన కుటుంబ వ్యవహారాలు మెళుకువతో నడుపుకోటం మీవల్ల కానే లేదు!"

"మెళుకువతోనే క్రమాన్ని తప్పించలేదు మనం మన ఆచారం ధర్మాల్ని, సంప్రదాయాల్ని 'తు, చ' తప్పకుండా సమాజం పెద్దల యొక్క, మన యొక్క ఆమోద ముద్రలతో యదావిధిగా నడుపుకున్న చరిత్ర మనది— యివాళ కాదనలేము. అలాగే శుభకార్యాల తంతులో గౌరవాలు, హోదాలు తాలూకు ముడికూడా అట్టిపెట్టుకోవటం మనం దనకు డదు కాని, యివాళ అంత లక్షణంగానూ, మెప్పులతోనూ జరిపించిన పెళ్ళిళ్ళ తంతు గురించీ, వాళ్ళకు మనం యిచ్చిన కట్నం గురించీ తలుచుకుంటే పీడకలలొస్తున్నాయ్! నెలరోజులుండట సెంట్రల్ స్టేషనో నిండు గర్భంతో వున్న మన సుజాతను చూస్తే భయం వేసింది— ఎందుకో! దానికి పెద్ద ఆపరేషన్ అనగానే నా ఒంటికి ముచ్చెమటలు పట్టినై! ఒకప్పుడు పిల్లల శుభకార్యాలకు మునిసిపోయిన తత్వం అందుకు విరుద్ధంగా యివాళ తిరగబడ్తున్నది! ప్రస్తుతం మనకు మిగిలిన అదృష్టం యీ యిలు మన కష్టార్జితం కావటం! దీని అసలు అవసరం యిప్పుడున్నంత గా ముందెన్నడూ లేదని నా మనసు చెప్తున్నది!" అన్నాడు హరినారాయణ. నేల వేపు చూస్తూ.

అప్రయత్నంగా చెమ్మగిల్లిన కళ్ళతో "చూశారా. ఎప్పట్నుంచో మీకు కాఫీ యివ్వాలనుకుంటున్న దాన్ని నా బుద్ధి బుగ్గయినట్టే వుంది—" అంటూ గ్యాసుస్టవు వేపు తిరిగింది లక్ష్మినర్సు— భర్తనుండి ముఖం తప్పిస్తూ.

బారసాల యథా విధిగా జరిగి హరినారాయణ మనుమరాలిపేరు సుగంధి ఖాయమైంది. యివాళ రాత్రికి అత్తగారింటికి వెళ్ళే రోజయింది.

ఆ రోజు సాయంకాలం హాలు తలుపు బార్లా తెరిచివుండి ఓ పక్కగా మనుమరాలు ఒంటరిగా పడుకు నుంటం గమనించిన హరినారాయణ— ఒక్కసారి స్తబ్దుడై— ఎవరో తన రెండు గూళ్ళూ పట్టుకు ఆపినట్టు నిలబడి పోయ్యాడు.

"వూ" అంది మనుమరాలు సుగంధి, తాతను చూసి. వెంటనే మనుమరాలి పక్కన కూచోని రెండు బుగ్గలు ఒత్తాడు, హరినారాయణ.

తన మనుమరాలి మొహం ఎంత కళగా వుంది? ఒంగి పిల్లను ముద్దు పెట్టుకుంటున్న హరినారాయణ వెనుక "ఏమిటి నాన్నోయ్ యిన్నాళ్ళకు నీ మనుమరాలు కనుపించినట్టుందే! నీ కోసం నా కడుపున మొగ పిల్లవాడు పుట్టాలని వెయ్యి దణ్ణాలు పెట్టుకున్నా ప్రయోజనం లేకపోయింది!" అంది తండ్రి వెనుక వొచ్చి నుంచున్న సుజాత.

"ఓసి పిచ్చిదానా, సృష్టిలోనూ, మన సమాజంలోను ఆడ, మగల అవసరం సమానమే. కాని మన దృష్టి చూస్తున్నదీ అలవాటు చేసుకున్నదీ వేరు! చూడు, నా మనుమరాలు ఏమంటున్నదో? ఆడ మగ విలువలు సమానమని తన ఆమోదమును వేస్తూ 'వూ' అని ఎలా అంటూ నవ్వుతున్నదో?" నిండిన నవ్వు మొహంతో అన్నాడు, హరినారాయణ.

[ఇటీవ స్వర్గస్థులయిన శ్రీ మాధవపెద్ది గోఖలేగారి ఆఖరి రచన ఇది.]

*With best compliment from :-*

Phone : 32219

**M/s E. Hemanth Kumar & Co.**

Distributors :

M/s SREE RAYALASEEMA PAPER MILLS Ltd

Office : 10-?-3/2/3, Masab Tank, HYDERABAD–500 028. A. P.